# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 309 | వరంగల్ | శుక్రవారం, 18 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






## గణనాధునికి లక్ష ఉండ్రాళ్లతో నివేదన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా–హన్మకొండ రోడ్డులో గల గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం లక్ష ఉండ్రాళ్లతో గణనాధునికి మహా నివేదన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తితో ఉండ్రాళ్లను సమర్పించారు. గణపతి నామస్మరణలు, భక్తి గీతాలతో ఉత్సవ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఉత్సాహంగా పాల్గొని మహా నివేదన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కి ఘనంగా వీడ్కోలు

### మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తో కలిసి ఢిల్లీలో మీనాక్షి నటరాజన్ ని కలిసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి అంబేద్కర్ బుక్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విదేశీ పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ ఆమెకు ఆత్మీయంగా సెండాఫ్ ఇచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీనాక్షి నటరాజన్ అందిస్తున్న నాయకత్వం, మార్గదర్శకత్వం పార్టీకి ఎంతో దోహదపడుతోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలనే లక్ష్యంతో ఆమె చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఆప్యాయత, స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మధ్య ఉన్న సమన్వయం, సాన్నిహిత్యానికి నిదర్శనంగా నిలిచింది.



## నెల్లుట్ల చెరువు వద్ద నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

పాలకుర్తి వాణి, జనగామ : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగేలా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ తెలిపారు. నెల్లుట్ల చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి ఆమె పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, భద్రత తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు
- బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మారం రవికుమార్ మాట్లాడుతూ, భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగిందని, అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై విమోచనం సాధించిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌ను బీజేపీ చాలాకాలంగా ముందుకు తీసుకువస్తోందని తెలిపారు. ప్రభుత్వం సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా పాలకుర్తి పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట పెరిగిందని అన్నారు. నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఈ సందర్భంగా మారం రవికుమార్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రిగా మరింత కాలం సేవలందిస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కడుదుల నిరంజన్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు పబ్బా సంతోష్, మామిండ్ల వెంకన్న, ఎస్సీ మోర్చా నాయకులు ఇలబెల్లి యాకయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు అమరేందర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు శంకర్ నాయక్, నాయకులు శ్రీనివాస్, అశోక్, చల్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక భారాన్ని తగ్గించడమే సంస్థ లక్ష్యం

- పాలకుర్తిలో బ్యూలా ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమావేశం
- ఆర్థిక స్వావలంబనకు సంస్థ కృషి చేస్తుందన్న సీఎండీ తెప్పలి సైదులు.
- ఆరు రకాల నిత్యావసరాల పంపిణీ వివరాలు వెల్లడి
- సీఎండీ తెప్పలి సైదులు




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఆర్థిక భారం తగ్గించడమే సంస్థ లక్ష్యమని సీఎండీ. తిప్పలి సైదులు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని మాంగల్య గార్డెన్ లో గురువారం నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బ్యూలా ట్రేడర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా ప్రజలకు ఆరు రకాల వస్తువులను అందిస్తున్నామని తెలిపారు. హెర్బల్, కిరాణం, దుస్తులు, హోం నీడ్స్, సిల్వర్, బంగారం అందిస్తున్నామన్నారు. ఆరు రకాల వస్తువుల్లో ప్రతి వస్తువు ప్రతి కుటుంబంలో అవసరం ఉంటుందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా వస్తువు తయారు చేసే కంపెనీ ప్రధాన డీలర్ నుంచి బ్యులా ట్రేడర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వస్తువులను కొనుగోలు చేసి లబ్దిదారులకు అందిస్తున్నామన్నారు. 12 నెలల్లో 6 వేలు రివార్డు అందుతుందని వస్తువు కొనుగోలు విలువ వెయ్యి రూపాయలు మాత్రమే ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కస్టమర్లు, ఏజెంట్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.













# గణేష్ ఉత్సవాల్లో భక్తితో పాటు భద్రతను మరవద్దు

**అన్నప్రసాద కార్యక్రమంలో ఘనపూర్ (డిఈ) బి.సారయ్య**

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ గురువారం మునిసిపల్ పట్టణ కేంద్రంలోని ఎన్పిడిసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డిఈ బి.సారయ్య మరియు ఏడిఈ పి.రణధీర్ రెడ్డి సహకారంతో టౌన్ సిబ్బంది నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఈ సారయ్య నవరాత్రి ఉత్సవాల్లో భక్తితో పాటు విద్యుత్ భద్రతను తప్పకుండా పాటిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. 33/11కేవి విద్యుత్ ఉపకేంద్రం ఆవరణలో విద్యుత్ సిబ్బంది ప్రతిష్టించిన లక్ష్మీ గణపతి సన్నిధిలో నాలుగవ రోజు ప్రధాన పురోహితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఇంజనీర్లతో పాటు విద్యుత్ సిబ్బంది,వినియోగదారులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. .ఈ కార్యక్రమంలో ఏఈలు శ్వేత,శంకర్,రవీందర్,రమేష్,శివ కుమార్,సురేష్,కరుణాకర్ సబ్ ఇంజనీర్ సాధన,హరిత,రాకేష్ మన్విత,ఐఎన్టియుసీ 327యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ నీలం ఐలేష్,జిల్లా సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ బి.రాజ్ కుమార్,డివిజన్ అధ్యక్షుడు వాసం శ్రీధర్,సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ పన్నీరు సందీప్ సీనియర్ నాయకులు యాదగిరి, వీర స్వామి, అర్చన, రామాచారి, కాలురామ్, సుకేష్, లక్ష్మీ, శ్రీనివాస్, వెంకటేష్, లక్ష్మణ్, కాంట్రాక్టర్ అమరేందర్, రఘురెడ్డి, సురేందర్ రెడ్డి, సిద్ధు, హరీష్ , రమేష్, అన్వర్ పాషా, లక్పతి, యుగేందర్, సాయిబాబు, అశోక్, వెంకటేష్, ప్రభాకర్, సురేష్, శ్రీను, అశోక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు కేసీఆర్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ జనగాం జిల్లా నాయకుడు లాకవత్తు సురేష్ నాయక్ అన్నారు. పాలకుర్తి మండలం మేకల తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, తండాలకు స్వయం పాలనకు అవకాశం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే పేర్కొన్నారు. గిరిజనుల రిజర్వేషన్ల పెంపు కోసం కీలక నిర్ణయాలు తీసుకుని, వారి విద్య, ఉద్యోగ అవకాశాలకు మరింత ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు. గిరిజనుల ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలను గుర్తుచేసుకుంటూ పాలాభిషేకం నిర్వహించమని సురేష్‌నాయక్ అన్నారు.గిరిజనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో తండవాసులు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.



# చరిత్రలో సెప్టెంబర్ 17 కు ప్రత్యేక స్థానం ఉంది

**పాలకుర్తి వాణి, జనగామ :** హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనమైన సందర్భంగా సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ చరిత్రలో 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందని అన్నారు. 78 సంవత్సరాల క్రితం ఇదే రోజునే మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని తెలిపారు.స్వాతంత్ర్యం పొందిన సమయంలో దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేదని, బ్రిటీష్ వాళ్ళు ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటీష్ ఇండియా ఒక భాగం. స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు రెండవ భాగం అని పేర్కొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341